# 5

# రోజూ ఉదయిస్తాడు సూర్యుడు

లారీ డ్రైవర్ వెంకటేశ్వర్రావు సావుకారుముందు నుంచొని తల వంచి నమస్కరించాడు. విన్నట్టు తలూపాడు సావుకారు.

"కొత్తింటిలో దిగుతున్నామండీ, తమరు—" అని మిగిలిన భావాన్ని కళ్ళతో చెప్పాడు. ఆహ్వాన పత్రిక అందించాడు. సావుకారు అందుకుని పక్కనే వున్న బల్లమీద పడేశాడు.

వెంకటేశ్వర్రావు కొత్తగా కనిపించాడు. ఇల్లు కట్టించుకొన్నాడు. పెళ్ళాం పిల్లలతో వున్నాడు. భవిష్యత్తుకోసం జాగ్రత్త పడుతున్నాడు. వెంకటేశ్వర్రావుకి ముందు చూపుంది. ప్రయోజకుడవుతాడు. ఇవన్నీ పూర్తిగా అర్థమయేసరికి సావుకారు పరిశీలించి చూశాడు. ఆ క్షణంలోనే ఆ చూపు అసహనంగా మారిపోయింది. ఈర్ష్యతో నిండిపోయింది. ద్వేషాన్ని వెళ్ళగక్కింది.

"రేపూ, ఎల్లుండీ సెలవు యిప్పించాలండీ" అన్నాడు వెంకటేశ్వర్రావు. వయస్సు ముప్ఫయ్యేళ్ళుంటాయి. ఆరోగ్యంగా, ఠీవిగా వున్నాడు. సావుకారు విని మౌనంగా వూరుకొన్నాడు. శూన్యంలోకి చూస్తున్నాడు. మనసునిండా పొగలు సుళ్లు తిరుగుతున్నాయి. ఆ మౌనం బండరాయిలా వుంది, వెంకటేశ్వర్రావుకి.

"సామానంతా యిల్లు మార్చాలంటే—"

ఈసారి వెంకటేశ్వర్రావు గొంతులో ప్రాధేయత వుంది.

"సరేలే, మేనేజర్నొకసారి రమ్మను" అని చెప్పి వెంకటేశ్వర్రావుని మరోసారి చూశాడు సావుకారు.

"వెంకటేశ్వర్రావు ధనవంతుడు—" అని గొణుక్కుంటున్నాడు సావుకారు.

వెంకటేశ్వర్రావు వెళ్ళిపోయాడు.

* * *

సావుకారు చిన్నమ్మాయి-ఎనిమిదేళ్ళ ధనలక్ష్మి-వచ్చింది. సావుకారు ఆ అమ్మాయివేపు చూడలేదు. సావుకారు తలపులన్నీ వెంకటేశ్వర్రావు కొత్తగా కట్టుకొన్న ఇంటిమీదనే వున్నాయి.

"నాన్నా, మొన్న ఆ ఫోటో తెచ్చిచ్చారు...." అంది.

సావుకారు విన్నాడు కాని కూతురు చెప్పిన మాట అర్థం కాలేదు. అతడి ఆలోచనలు చిక్కులుపడ్డ నూలు లాగున్నాయి.

"తీసుకురానా?" అని వెళ్ళిపోయింది. నాన్నగారు విన్నదీ, విననిదీ పట్టించుకోకుండానే తెచ్చి చూపించొచ్చుగా. అక్కయ్యను తీసుకురమ్మంటే తీసుకొస్తుంది, నాన్నగారు చూస్తారు, అనుకుంది ధనలక్ష్మి.

గేటు తలుపులు తోసుకొని ఎవరో లోపలికి వచ్చిన సద్దు పసికట్టి అటువేపు చూసేసరికి—

"ఈపూట భోజనానికి వస్తాను స్వామీ!" అన్నాడు ఏభై యేళ్ళ పైబడ్డొకాయన.

ఆయన్ని వూర్లో అంతా 'సాధువుగా' రని వ్యవహరిస్తారు. ఆయన మామూలు సాధువులా లేడు. కాషాయ వస్త్రాలు వేసుకోలేదు. కమండలమూ, చంకన జింక చర్మమూ, జడలజుత్తూ, నుదుట విబూదీ యిట్లాంటివేమీ లేవు. శ్యామలంగా, పొడవుగా వార్ధక్యం సమీపిస్తున్న వయస్సులో కనిపించాడు. మీసమూ, గడ్డమూ పెరిగి ముఖంలో తేజస్సుని దాచిపెట్టాయి. కళ్ళు సానపెట్టినట్టున్నాయి.

ఆ సాధువుగారిని చూశాడు సావుకారు.

అంత ధైర్యంగా వచ్చి అడగడమే వింతగా వుంది. పైగా సావుకారు ఎంగిలి చేత్తో కాకినన్నా తోలని ధర్మాత్ముడు. అలాంటి వాళ్ళను చూస్తే 'పోపో' అనడం తప్పించి యింకో మాట కూడ తెలీదు. అయినా ఎందుకనో నోరు పెగల్లేదు.

సావుకారు ఆరోజే రాయవెల్లూరునుండి వచ్చాడు. అక్కడి డాక్టర్లు చాలా గొప్పవాళ్ళని చాలామంది చెప్పారు. మేనేజరూ, మేనల్లుడూ అదేమాట రోజూ చెప్పేవారు. సరే అన్నాడు. మేనల్లుడు తీసుకెళ్ళాడు. పరీక్షచేశారు. మందులూ, టానిక్కులూ రాసి వాడుకో వాల్సినవిధానంచెప్పిపంపించేశారు.ఆప్రయాణపు అలసటతోవున్నాడు. మనసు కొలిమిలా వుంది. ఈసారి ఖర్చులు పదిహేనువందలకి పైబడ్డాయి. డబ్బయితే మంచినీళ్ళప్రాయంగా అవుతూందిగాని జబ్బు తగ్గడంలేదు.

గుండెనొప్పి వస్తూంటుంది. శరీరమంతా ఏమిటో అయి పోతుంది. నరకయాతనగా వుంటుంది. ఈ జబ్బేమిటో? ఎక్స్‌రేలు తీసి, బ్లడ్ టెస్ట్ చేసి యింకా యిలా చాలా రకాలు పరీక్షించి ఒక్కో డాక్టరు ఒక్కో జబ్బు పేరు చెప్పాడు. తిండి సహించదు. తిన్నాడో, ఆరోగ్యం పాడయిపోతుంది, ఆరోజు. ఆ రెండోరోజు డాక్టరుచుట్టూ తిరగాల్సిందే. ఏది తినాలన్నా భయమే. తినడానికి కావలసినంత వుంది. తినలేకపోతున్నాడు.

బాగా నీరసంగావుంది. మంచంమీద పడుకుంటే నొప్పి కది లింది గుండెలో. దాంతో లేచి కూర్చొన్నాడు వరండాలో, అలసటగా వుంది.

"వస్తాను స్వామీ!" అని ఆ సాధువు వెళ్ళిపోయాడు. తెల్లని గుడ్డ లుంగీలాగ చుట్టాడు. అది పొట్టిగా మోకాలువరకు మాత్రమే వుంది. ఇంకో తెల్లటిగుడ్డ కప్పుకున్నాడు. నెరసీ నెరవని జుత్తు. సావుకారికి ఆ సాధువులో ప్రత్యేకత కనబడింది. అందుకే తన నోరు పెగల్లేదు.

సావుకారుని యీ రోగం సుమారు ఐదేళ్ళనించి హింపి స్తోనేవుంది. తన వొంట్లో బాధ సరేసరి. డాక్టర్లవద్ద ప్రాధేయపడడం ఆత్మను కాలుస్తోంది. ఇలాంటి డాక్టర్లు వెయ్యిమంది తన కాళ్ళ దగ్గర బ్రతకగలరు. కాని ఏనాటి పాపమో తనే వాళ్ళ కాళ్ళదగ్గర పడాల్సి వస్తోంది. లక్షలకొద్దీ ధనముంది. ఐశ్వర్యముంది కాని అనుభవించటానికి అదృష్టంలేదు.

సాధువుగారు రావడం పోవడం సావుకారికి వింతగా వుంది. ...భ్యర్థన తిరస్కరించలేకపోయాడు. పోపొమ్మనలేకపోయాడు.తనని ...సించేవాడిని చూసినట్టు చూశాడు. ఆశ్చర్యంగా వుంది. ఈ ...కంగా వచ్చి అడిగేవారిని చూడడం యిదే తొలిసారి. మనసు ...శాంతంగా ఉంది. విసుగు పుట్టలేదు. అసహ్యం కలగలేదు. కోపం ...లేదు. చీదరించుకోలేదు. తనకి తెలీకుండానే ఆ సాధువుగారు వచ్చి ...ళ్ళిపోయారు-అనిపించింది.

* * *

వరలక్ష్మి పదిహేనేళ్ళది. సావుకారు యౌవనం నాటి ఫోటో ...ట్టుకొచ్చింది. ఆ ఫోటో సావుకారు లారీ డ్రైవర్‌గా వున్న రోజు ...ని గుర్తుకు తెస్తుంది. క్రమంగా లారీడ్రైవర్ సావుకారయ్యాడు. ...రోజులంటే సావుకారుకి ఇష్టంలేదు. కాని అనాటి శరీరమంటే ...క్కడలేని ఇష్టం. అప్పుడు రాళ్ళుతిన్నా అరిగిపోయేవి. ఎప్పుడూ ...కలే. ఆకలిగా వుండడం ఎంత అదృష్టమోకదా అనిపిస్తుం దిప్పుడు. ...నడానికి దొరికేది కా దప్పుడు. ఒళ్లు మంచి పొజిషన్‌మీద పెరిగింది. ...ముక్కు చీది ఎరగ డా రోజుల్లో. తలనొప్పన్నది తెలీదు. అసలు ...రీరముందో లేదో తెలిసేదికాదు. అట్లాంటిది ఈనాడు ప్రతి నరమూ, ...ప్రతి కండరమూ, ప్రతి కీలూ, ప్రతి ఎముకా స్వతంత్రంగా వున్న ...ట్టుగా, దేనికది వూడిపోతున్నట్టుగా బాధ. నీటిలో పడిన శవం ఉబ్బి ...పోయినట్టుగా రెండువందల పౌనుల బరు వెందు కీ శరీరం!

సావుకారుకి తనమీద తనకే అసహ్యం కలుగుతోంది.

"నాన్నా, యీ ఫోటో అక్కడ పెట్టిస్తా నాన్నా!" అంది ...రలక్ష్మి.

సావుకారుకి భయం వేసింది.

పదిహేనేళ్ళ క్రితం-పందొమ్మిదివందల ఏభై-ఫోటోతీయించు ...కోవడానికెళ్ళాడు స్టుడియోలోకి. లారీడ్రైవరుసాంబడు ఆ పట్టణంలోని ...ధనవంతుణ్ణిహత్య చేసి చంపేసిన సంగతి అక్కడున్నవాళ్లు మాట్లాడు ...కొంటున్నారు.ఆ మాట విని"అంతే కావాల్లెండి.అలాంటి కర్కోటకపు ....కొడుకులకి అంతే కావాల్లెండి" అన్నాడు. అక్కడున్న చాలా

మంది సాంబడిలాగే ఆ హత్యగావించబడిన ధనవంతుణ్ణి తిట్టార
ఎందుకోమరి, వాళ్ళలో ఎవ్వరికీ జాలి కలగలేదు. సానుభూతిలేద
వీధుల్లో తిరుగుతున్న పాముని చంపేస్తే 'మంచిపన్చేశా'రని మెచ
కున్నట్టుగా మెచ్చుకున్నారు. ఆ ఫోటో చూసినప్పుడు సావుకార
యీ స్మృతి షాక్‌కొట్టి శరీరమంతా అరనిమిషం కంపించిపోయిం
కార్డు సైజులో లారీడ్రైవర్ దుస్తులతో వున్న ఫోటో ఎక్కడ
తాతగా రింట్లో కనబడిందని వరలక్ష్మి తెచ్చి ఎన్‌లార్జి చేయించిం
దానికి ఖరీదయిన ఫ్రేం కట్టించింది. ఆ ఫోటో చూస్తూంటే-వెం
కటేశ్రావు గుర్తుకొచ్చాడు.

"బాగా వచ్చిందికదూ" అంటే తలూపాడు సావుకారు. వ
లక్ష్మి పట్టుకుపోయింది లోపలికి.

ఆరేళ్ళ చిన్నకొడుకు వచ్చి "నాన్నా, మరి ఆ ఫోటో నీదా?
అని అడిగాడు. సావుకారు ఆ ప్రశ్నకి జవాబు యివ్వలేకపోయాడ

"పెద్దక్క నీదే అంటోంది. నీదేలట" అన్నాడు.

విన్నట్టు వూరుకున్నా-చేత్తోతట్టి అడుగుతున్నాడు.

"ఎంకటేశం కదూ నాన్నా? నువ్వు కాదుకదూ? పెద్దక్క మ
చూ డెలా చెపుతోందో?"

"అక్క పిలుస్తోందెళ్లు" అని పంపించేశాడు సావుకారు.

కొడుకు వెళ్ళిపోయిన తర్వాత సావుకారుకి సిగ్గయింది.
ఫొటోవల్ల ఆనందంకంటే ఎక్కువ బాధే కలిగింది. దానికి తోడ
"అంతే కావాల్లెండి, అలాంటి కర్కోటకపు—" అన్న మాటల
గుర్తుకొచ్చాయి.

* * *

"డాక్టర్ని పిలు" అన్నప్పుడు సావుకారికి నరకబాధ కలుగ
తుంది. డాక్టర్లు తనని మోసగిస్తున్నారని తెలుసు. తనని మంద
లమ్ముకొనేవాళ్ళు పీడించేస్తున్నారనీ తెలుసు. అయినా వాళ్ళ దగ్గర
ఆత్మని చంపుకొంటున్నాడు. నమస్కారమంటున్నాడు. మీరే ధన
వంతుడు అంటున్నాడు.

సావుకారుకి వూర్లో గౌరవముంది. కాంగ్రెస్‌లో సభ్యత్వ
ముంది. వూర్లోని ప్రజాసంస్థలన్నిటిలోనూ గౌరవపదవులున్నాయి.
ంపద ఎట్లానూ వుంది. తలిదండ్రులున్నారు. బంధువు
న్నారు. భార్యా, పిల్లలున్నారు. మూడంతస్తుల పెద్దభవనముంది.
న మాట వినే న్యాయమూర్తులూ, రాజకీయ నాయకులూ వున్నారు.
ందమయిన, కరీదయిన కారుంది. అన్నీ వున్నాయి. కాని
ఆరోగ్యం లేదు. మహాభాగ్యమైన ఆరోగ్యం మాత్రం లేదు. డాక్టర్
న్నప్పుడల్లా బ్రతుకు మీద యెక్కడలేని వైరాగ్య భావం కలుగు
ంది.

"లాయర్‌గారు కోర్టుకు వెళ్ళారా?" ఎదురుగా నుంచొన్న
మేనేజర్‌ని అడిగాడు.

"వెళ్ళారండి, వెళ్ళారు. వాయిదా కోరి వచ్చారండి" అని
చెప్పాడు మేనేజర్.

లాయర్—కోర్టు—వాయిదాల కథ వాళ్ళకే అర్థమయ్యేట్టు
వుంది.

"హైదరాబాద్‌నించి ఏమిటి విశేషాలు?"

రాజధానిలో వుండి చూసుకోవాల్సిన పనులు చాలా వున్నయి.
హైకోర్టులో సావుకారు కేసులు చూట్టానికి సివిల్ వ్యవహారాలకి
ఒక ప్లీడరూ, క్రిమినల్ వ్యవహారాలకి యింకో ప్లీడరూ వున్నారు.
లైసెన్సులూ, పర్మిట్లూ మొదలయినవి సకాలంలో సంపాదించుకోవ
డానికీ, బిజినెస్ ఇంప్రూవు చేయటానికీ అక్కడో ఆఫీసుంది.

మేనేజర్ హైదరాబాద్ వివరాలన్నీ చెప్పింతర్వాత మనసు
కొంచెం కుదుటబడింది. కాని మేనేజర్ అంతటితో ఆగలేదు.ఆదాయ
వ్యయాల లెక్కలుకూడా చెప్పాడు. ఆ డబ్బు లెక్కలు విన్నప్పుడు
లోకమంతా తనని మోసగించేస్తున్న దన్న అనుమానంతో బాధ
కలిగింది.

"వెళ్ళండి" అనడంతోనే మేనేజర్ వెళ్ళిపోయాడు.

* * *

ధనలక్ష్మి పళ్ళరసం తెచ్చినప్పుడు గుర్తుకొచ్చింది సాధు
గారు భోజనానికి వస్తానన్న సంగతి.

లేచి భార్యతో చెప్పటానికి తనే వెళ్ళాడు. శరీరం బరువుగ
వుంది.

హాల్లో టేబిల్‌మీద పెట్టి వరలక్ష్మి చూస్తోంది—ఆ ఫోట
ఆ అమ్మాయికి నచ్చింది. అందులో నాన్న బావున్నాడు. ఇప్పుడిల
నాన్న వొళ్ళు పెరిగిపోవడం తనకు నచ్చలేదు. ఆ చూపులతో
తండ్రి వస్తూంటే చూసింది. కూతురు మనోభావం యథాతథంగ
అర్థమయిపోయింది-సావుకారుకి ఆ చూపుల్లో. సిగ్గుపడ్డాడు. త
ముగ్గురు పిల్లలూ ఆ ఫోటోని చుట్టేసి నుంచొన్నారు. కొడుకు నాన్న
చెప్పని సమాధానం గురించి ఆలోచిస్తున్న చూపులతో వున్నాడు.

ఇంట్లో ప్రవేశించేసరికి హాల్లో ఎదురుగా గడియారం కని
స్తుంది. ఆ గడియారాన్ని తీసేసి వరండా గోడకి పెట్టి దానిస్థానే ఈ
ఫోటో పెట్టించాలని వరలక్ష్మి ఆలోచన. వరలక్ష్మికి ఎదురుచెప్పేవ
ళ్ళెవరూ ఆ యింట్లో లేరు. ఆ ఫోటోలో నాన్న చక్కని క్రాప్‌తో
తీక్షణమైన చూపుతో, సూదిమీసాలతో, లారీడ్రైవర్ డ్రస్సుతో చాలా
బావున్నాడు. చాలాచాలా బావున్నాడు.

ఆ ఫోటో ఎదురుగా వుండడం సావుకారుకి నచ్చలేదు.
అక్కడినించి మార్పించేయా లనిపించింది. వచ్చిన వాళ్ళంతా
చూస్తారు. ఆ ఫోటో ఒకనాటి నిరుపేద జీవితాన్ని చూపిస్తుంది. కాని
వరలక్ష్మి ఒప్పుకోదు. కారణమడుగుతుంది. అక్కడే బావుంటుంది
నాన్నా, వుండనీ నాన్నా అంటుంది. మళ్ళీ ఆలోచనలు. "అంతే
కావాల్లెండి. అలాంటి కర్కోటకపు—" ఈ వేళ పదేపదే యీమాటే
ఎందుకు గుర్తుకొస్తోందో బోధపడలేదు సావుకారుకి.

* * *

సాధువుగారు సరిగ్గా పన్నెండు గంటలకి వచ్చారు. ఆయనకి
ఆ రోజు భోజనం పెట్టడం సీతాలక్ష్మికి ఎంతో సంతోషంగా వుంది.
తండ్రి సామాన్యమైన హయ్యర్‌గ్రేడ్ టీచర్ అయినా పదిమందిలో
పలుకుబడి వున్నవాడు. నాన్నగారి స్నేహితులు ఎప్పుడూ వుంటూ

వుండేవారు. వచ్చేపోయేవాళ్ళతో యిల్లు సందడిగా వుండేది! ఇక్కడికి వచ్చింతర్వాత, సంపన్నులయిం తర్వాత వంటగదికి వెళ్ళే పనయితే ఆమెకు లేదుగాని. పనులు తన మట్టుకు తను చేసుకుంటేనేగాని ఆమెకి సంతృప్తి వుండదు. అంచేత ఆ పనులన్నీ తనే చేసుకుంటుంది. ఈ రోజు ఎంతో శ్రద్ధతో చేసింది.

హాల్లో భోజనం పెట్టారు. సీతాలక్ష్మి అతివినయంగా నుంచొని ఏది కావాలో, ఏది వడ్డించాలో చూస్తోంది. సావుకారు క్రింద కూచోవడ మయితే యిబ్బందే, కాని భార్య అంత భక్తిశ్రద్ధలు చూపి వడ్డిస్తోంటే, అక్కడే చూస్తూనిలుచోవడం బావుండదని కూచొన్నాడు. పైగా వరలక్ష్మికి ఈ రోజు ఎంతో సంతోషంగా వున్నట్టుంది.

ఇంకా ఎన్నో పెట్టాలనుకుంటే, 'అయిపోయిం'దని లేచి పోయారు సాధువుగారు.

సాధువుగారిలోని గొప్పతనం కంటే భార్యలోని తన్మయత, కూతురులోని ఆనందం ఎక్కువగా ఆకర్షించాయి సావుకారిని.

వెళ్ళిపోతో సాధువుగారు—

"మీ ఆరోగ్యం కొద్ది దినాల్లో బాగుపడుతుంది" అన్నారు.

సావుకారుకి ఆ మాట అర్థమయింది. అమ్మా అని పిలిస్తే తల్లికి బిడ్డ అనురాగం అర్థమౌతుంది. ఆరకంగా అర్థమయింది— సాధువు ఆశీస్సు.

ఆ మాట విన్నంతసేపూ, ఆ సాధువుగారు తన సమక్షంలో వున్నంతసేపూ సావుకారుకి తన శరీరం వున్నదీ లేనిదీ తెలీలేదు. ఆయనకాంతి దూరమయి పోయినకొద్దీ తన ఒంటరితనం, శరీరపు బరువూ అర్థమయాయి. "మీ ఆరోగ్యం కొద్ది దినాల్లో బాగుపడుతుంది" అన్నమాట విన్నప్పుడు కలిగిన ఆనందం—సావుకారు జీవితంలో మొట్టమొదటి అనుపమాన అనుభూతి నిచ్చింది.

* * *

లారీ డ్రైవర్ వెంకటేశ్వర్రావు గృహప్రవేశ మహోత్సవానికి వెళ్ళి తిరిగి వచ్చిన సావుకారు మనసు మురికి కుండీ అయిపోయింది. మనసునిండా పురుగులు కెలుకుతున్నాయి. కాటేస్తున్నాయి, కంపు.

ఆ రోజు ఆ ఉత్సవానికి ఆ పట్టణంలోని పెద్దలంతా వచ్చారు. పెద్ద మర్యాదలు చేశాడు. ఇల్లు చూస్తూంటే కన్నుకుట్టుతోంది. మార్బుల్ స్టోన్స్ వేయించాడు. వార్నిష్ కలర్స్ పూయించాడు. పన్నెండు విశాలమైన గదులు. ఒకే అంతస్తు అయితేనేం గాక— పెరట్లో నుయ్యి. పూల మొక్కలు గోలాల్లో.

తనని దోచేసుకున్నాడు వెంకటేశ్వర్రావు.

శవం దగ్గర రాబందులు—

* * *

ఆ వూరు కొంచెం దూరంలో వున్న తోట చూసుకొని వస్తూండగా చెరువు గట్టుమీది పాడుపడిన దేవాలయం దగ్గర సాధువు గారు కనిపించారు. కారు ఆపమని చెప్పాలనుకున్నాడు కాని చెప్పలేక పోయాడు, మాటాడాలంటే భయంగావుంది. ఆ భాషకూడా రాదని పించింది. సావుకారుకి వచ్చిన భాషంతా పరిమితం. ప్రోఫిట్, లాస్, కమీషన్, ఇన్‌కమ్, టోటల్, చెక్, ఫోన్, బేంక్, డాక్టర్, లారీ డ్రైవర్, కాఫీ, కేష్, గోల్డ్, హాస్పిటల్, టానిక్, మీటింగ్, పార్టీ, మెంబర్, డ్యూటీ, కోర్ట్, జడ్జిమెంట్—యిట్లాంటివే. అంచేత భయం ఒక పక్క.

నెల దినాలు గడిచాయి. సుమారు ఏభైమంది పాత ఉద్యోగుల్ని తీసేసి కొత్తవార్ని వేసుకున్నాడు. తీసేసిన వాళ్ళలో వెంకటేశ్వర్రావు లేడు. అంతకంటే ముందుగానే వెంకటేశ్వర్రావు ప్రత్యేకంగా ఒక బ్రోకరాఫీస్ పెట్టుకుంటాననీ, ఉద్యోగం మానేయాలనుకుంటున్నాననీ తెలియపరచి విరమించుకున్నాడు ఉద్యోగం నించి. వెంకటేశ్వర్రావు తర్వాత లారీ ఒకటి కొనుక్కున్నాడట!

ఈ తీసేయడాలు, కొత్తగా నేర్చుకోవడాలూ ఆ పట్టణ వాతావరణాన్ని బాగా చేశాయి. తనెదుటే తిట్టడం విన్నాడు—సావుకారు, అలాంటి దుర్మార్గులు ఏదో ఒక రోజున—

భయమేసింది. "అంతేకావాల్లెండి—" అన్న మాటలు గుర్తుకొచ్చాయి. తననీ అలాగే అసహ్యించుకుంటారేమో! అలాగే తిట్టారేమో! తర్వాత తన పిల్లల మీద కూడా వీళ్ళెవరికీ సానుభూతి

కలగదేమో! సీతాలక్ష్మి గతేమవుతుంది?

సావుకారుకి వెనకగొయ్యి, ముందునుయ్యి లా వుంది బ్రతుకు. కోర్టుల నిండా కేసులున్నాయి. అవన్నీ పోతే రామా కృష్ణా అనుకుంటే—పూర్తిగా లోపలికి వెళ్ళిపోయాడు. ఇప్పుడు ఎన్ని ప్రయత్నాలు చేసినా లాభంలేదు. వెనక్కి రాలేక పోతున్నాడు. ఈ కోర్టు లెప్పుడో ఒకప్పుడు తన మాట వినడం మానేస్తాయి.

కూతురు పరీక్షలకోసం చదువుకుంటోంది. ఫ్రెంచి విప్లవంలో లూయీ పదహారునీ, ఇటలీలో ముస్సోలినీనీ కాల్చి చంపారని ఒకరోజు సావుకారు విన్నాడు. లూయీ పదహారు మీద, ముస్సోలినీ మీద జాలి కలిగింది. ప్రజల మీద కోపం కలిగింది. కూతురు యింకా ఏవేవో చదువుతూనే వుంది-ధనవంతుల నందరినీ చంపేశారనీ, హింసించారనీ—

ఆ విప్లవమూ,ఆ మరణశిక్షలూ ఈ మధ్య గుర్తుకొస్తున్నాయి.

ఆ రాత్రంతా భయంకరమైన కలలొచ్చాయి. ఒకటి రెండు సార్లు తన మంచం మీద తన ప్రక్కనే వున్న గన్ వెతుక్కున్నాడు. మరొక్కసారి కిటికీలూ తలుపులూ సరిగ్గా వేసిందీ లేనిదీ లేచి చూశాడు. ఆ రాత్రిపూట ఆ చీకటి, ఆ నిశ్శబ్దమూ, ఆ చైతన్య రహితమైన ప్రకృతీ—అన్నీ భయం కొద్దీ ఊపిరి పీల్చుకోలేక రాపడినట్టున్నాయి. ఎవరో హత్య చేసిన శవం దగ్గర తను వున్నట్టుగా అయింది, సావుకారుకి.

ఆ రాత్రి నిద్రలేదు.

తెల్లవారు జామున లేచాడు. ఎందుకో మేడ మూడో అంతస్తు మీది నించి చూస్తే సాధువుగారు కనిపిస్తారేమో చూడాలనిపించింది. ఏడవాలనిపించింది. తనలో తనని రక్షించమని పదే పదే భగవంతుణ్ణి వేడుకుంటున్నాడు. మనసు గిలగిల కొట్టుకొంటోంది.

అక్కణ్ణించి చూస్తే వూరంతా కన్పిస్తుంది. తన మేడ పట్టణానికి ఓ చివరవుంది. దూరంగా చెరువు. ఆ గట్టుమీద పాటుపడిన గుడి. అక్కడ సాధువుగారు. చెరువుకి స్నానాలకి వెళ్ళేజనం. బిందెలతో నీళ్ళు తెచ్చుకుంటున్న జనం. ఆ మనుషుల గుంపులో ఎక్క

డున్నారో సాధువుగారు!

ఆ రోజు సాధువుగారు చెప్పిన దగ్గర్నించి తన రుగ్మత కొంచెం నయమైనట్టుంది. లేక రాయవెల్లూరు డాక్టర్ల మందుల వల్లనో! కాని డాక్టర్లు యింతకు ముందు చాలాసార్లు మందిచ్చారు. అంతగా ఫలితాలు కనిపించలేదు. మరి సాధువుగారి ఆశీస్సు—

పూర్వం ఋషులు మంత్రిస్తే, శపిస్తే—ఏవేవో జరిగిపోయేవని విన్నాడు—ఆ ఋషుల శక్తి మీద నమ్మకం కలుగుతోంది. తనలో తనకి ధైర్యం కలుగుతోంది.

సావుకారు కళ్ళు మెల్లగా దగ్గర్లోకి వచ్చాయి. ఆ మేడ వెనక భాగాన ఒక రిటైర్డ్ ఆఫీసర్ చిన్న పెంకుటింటిలో వుంటున్నాడు. ఆయన ఆ చిరు వెలుగుల్లో పెరట్లోని తోటలో తేనెతెట్టెలు దగ్గర కనిపించాడు. తర్వాత ఆయన పూలమొక్కల దగ్గర కూచొన్నాడు. మరోక్షణం తర్వాత తూర్పున ఉదయిస్తున్న సూర్యుని చూస్తో కనిపించాడు. నూతి దగ్గర మొక్కల కోసం నీళ్ళు తోడుతో కనిపించాడు. మళ్ళీ చూసేసరికి పావురాలకి గింజలు చల్లుతో కనిపించాడు. తర్వాత తేనె ఫ్రేములు మిషన్‌లో పెట్టి తేనె పిండుతూ కనిపించాడాయన.

అలాగే చాలాసేపు సావుకారు నిలుచుండిపోయాడు. ఆ దృశ్యాలు మనసు మీద ముద్రలమల్లే అతుక్కున్నాయి. తన జీవితంలో యీ అందాలేవీ యింతకు ముందు చూసినట్టు సావుకారుకి గుర్తులేదు. పువ్వులన్నీ రంగు రంగుల అలంకారాలతో వాసనల్ని వెదజల్లుతో కనిపించాయి. ఆ క్షణానే పిట్టల అరపుల్లోని కమ్మదనం వినిపించింది. ఆ సమయానే తన కళ్ళకి చూపు వచ్చినట్టయింది.

మెల్లగా మేడమెట్లన్నీ దిగి హాలులోకి వెళ్ళేసరికి ఎదురుగా సాధువుగారు!

వారి చూపులో అనురాగముంది. తోడి జీవులమీద సానుభూతి వుంది. హృదయంలో ఔదార్య ముంది. నిరాడంబరత వుంది. నిర్మలతవుంది. మాటలో మనసుంది. మనసులో మమత చిప్పిలుతోంది దీక్షవుంది. త్యాగముంది. బ్రతుక్కి అర్థముంది.